



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
జనవరి 31, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-


## భుజంగరావు, రాధాకిషన్‌రావుకు బెయిల్



ఫోన్‌ట్యాపింగ్ కేసులో హైకోర్టు ఉత్తర్వులు

పలు షరతులు విధించిన న్యాయస్థానం

మరో నిందితుడు శ్రవణ్‌కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

## 'సుప్రీం' తీర్పుతో తెలంగాణకు నష్టం

రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ ధర్మాసనాన్ని ఆశ్రయించాలి

రాజ్యాంగ సవరణకు దక్షిణాది రాష్ట్రాలు ఒత్తిడి తేవాలి

మాజీ మంత్రి హరీశ్‌రావు సూచన



# స్థానిక పోరుకు రెడీ!

### ఎన్నికలకు రంగం సిద్ధం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

- వచ్చే నెల 2న కులగణన నివేదిక సబ్ కమిటీ చేతికి..
- దాన్ని పరిశీలించి 5న జరిగే కేబినెట్ భేటీకి అందజేయనున్న సబ్ కమిటీ
- కేబినెట్‌లో చర్చించి రిజర్వేషన్ల పెంపుపై నిర్ణయం తీసుకునే చాన్స్
- 6 లేదా 7న అసెంబ్లీ ప్రత్యేక భేటీ నిర్వహించే యోచన
- బీసీ రిజర్వేషన్లను పెంచుతూ తీర్మానించి కేంద్రానికి పంపేందుకు ఏర్పాట్లు
- ఎంపీటీసీ స్థానాల డీలిమిటేషన్ కోసం సర్కారు ఆదేశాలు
- ఒక్క స్థానంలో 3 వేల నుంచి 4 వేల మంది జనాభా ఉండేలా పునర్విభజన
- ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఎస్ఈసీ




హైదరాబాద్: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. ఫిబ్రవరి నెలాఖరులోగా లేదా మార్చి మూడో వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాలు తెలిపాయి. మార్చి మొదటివారంలో ఇంటర్ పరీక్షలు, మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు జరగనున్నాయి. దీనితో వచ్చే నెల చివర్లోగానీ, ఆ రెండు పరీక్షల మధ్య సమయంలో (మార్చి 17, 18 నాటికి)గానీ ఎన్నికల ప్రక్రియ ముగించవచ్చని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. వచ్చే నెల 5న కేబినెట్ భేటీ ఉంటుందని, స్థానిక ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకుంటారని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ కూడా తెలిపారు. ప్రస్తుతం ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ మొదలైన నేపథ్యంలో స్థానిక ఎన్నికల ప్రక్రియ చేపట్టవచ్చా అన్న సందేహాలున్నా.. ఆ కోడ్ స్థానిక ఎన్నికలకు

(మిగతా 2వ పేజీలో)



## ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఉత్తమ్ అసహనం.. సీరియస్ వార్నింగ్!



## తెలంగాణకు 'హిమాచల్' విద్యుత్

హిమాచల్‌ప్రదేశ్‌లో రెండు జలవిద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణంపై రాష్ట్రం చర్చలు

ఆ రాష్ట్ర ముఖ్యమంత్రితో డిప్యూటీ సీఎం భట్టి సమావేశం

త్వరలో 'బూట్' విధానంలో ఎంఓయూ

## హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

హైదరాబాద్ నగరానికి నిధులివ్వడం లేదని ప్రశ్నిస్తే గెంటేస్తారా? అని నిలదీత

కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు కార్పొరేటర్ల గొంతు నొక్కుతారా? అని ఆగ్రహం

అరెస్టులతో అణగదొక్కాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరిక



## ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్

# మంత్రి నారా లోకేశ్

'మన మిత్ర' పేరుతో వాట్సాప్ గవర్నెన్స్‌ను ప్రారంభించిన మంత్రి లోకేశ్

ప్రజల చేతిలోనే ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్

ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్ అని వ్యాఖ్య

దీనికోసం అధికారిక వాట్సాప్ నెంబర్ 9552300009 కేటాయింపు



# పాత్రికేయుల సంక్షేమమే టీడబ్ల్యూజెఎఫ్ లక్ష్యం:బసవ పున్నయ్య

**జర్నలిస్టుల సమస్యలపై నిరంతర పోరాటం**

**అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు కేటాయించాలి**

**అక్రిడేషన్ల కోసం పోరాడాల్సిన అవసరం ఉంది**

**కాప్రా సర్కిల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు ఆమోదం**



కాప్రా,వార్త మిర్రర్,జనవరి 30:ఉప్పల్ నియోజకవర్గం లో పనిచేస్తున్న పాత్రికేయుల సంక్షేమం కోసం టీ డబ్ల్యూ జె ఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపునయ్య అన్నారు.గురువారం ఉప్పల్ నియోజకవర్గ టి డబ్ల్యూ జె ఎఫ్ సమావేశాన్ని భవాని నగర్ లో నియోజకవర్గ అధ్యక్షుడు గంగి కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతర పోరాటం కొనసాగిస్తామన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు.ప్రజల సమస్యలు వాటి పరిష్కారం పై నిరంతరం పాటుపడుతున్న పాత్రికేయులకు ప్రభుత్వం నుంచి సరైన సహాయ సహకారాలు లేవని,సంక్షేమ పథకాలు అందడం లేదని,పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో అక్రిడేషన్ కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ కాప్రా సర్కిల్ ప్రెస్ క్లబ్ లో అన్యాయానికి గురైన తోటి మిత్రులకు టీ డబ్ల్యూ జె ఎఫ్ అండగా నిలవాలని కోరారు.మాటలకు,చేతులకు పొంతన లేని కాప్రా ప్రెస్ క్లబ్ తీరును ఎండగడుతూ కాప్రా సర్కిల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు.మిత్రునికి మిత్రుడు శత్రువు అన్నట్టుగా కాప్రా ప్రెస్ క్లబ్ పనితీరు ఉందని,ప్రక్షాళన అంటూ ఎజెండా,తీర్మానాల అమలుకు నీతి,నిజాయితీ,నిబద్ధత లేకుండా కొందరు వ్యక్తుల స్వార్థానికి తోటి పాత్రికేయులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.సీనియర్లకు ప్రాధాన్యత లేదని ప్రక్షాళన పేరుతో ఆరు బయట వేసుకున్న కమిటీ పనితీరు హాస్యాస్పదంగా ఉందని,ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.ప్రక్షాళనకు గురి కావాల్సిన వ్యక్తులకే పదవులు అంటగట్టి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.ఒక వ్యక్తికి ఒక ప్రెస్ క్లబ్ లోనే మెంబర్ షిప్ ఉండాలని,స్థానికంగా ఐదేళ్ల కాలం పాటు పని చేసి ఉండాలన్న ఎజెండా,తీర్మానాలు కాప్రా ప్రెస్ క్లబ్ అమలు చేసిన పాపాన పోలేదన్నారు.జిల్లా ప్రెస్ క్లబ్ లో మెంబర్ షిప్ ఉన్న వాళ్లకి కాప్రా ప్రెస్ క్లబ్ లో మెంబర్ షిప్ ఎలా ఇస్తారని వారు నిలదీశారు.కాప్రా ప్రెస్ క్లబ్ ఐదేళ్లు క్రితం ఏర్పాటైనప్పుడు అందులో ఉన్న ప్రతి సభ్యుడికి అర్హత ఉంటుందని అలాంటప్పుడు మెంబర్ షిప్ రెన్యువల్ ను ఎలా తిరస్కరిస్తారని వారు నిలదీశారు.ప్రస్తుత సభ్యులందరికీ స్థానికంగా అక్రిడేషన్,వారి పత్రికలకు ఎం పానల్ మెంట్,ఆర్ ఎన్ ఐ,పేపర్ ప్రింటింగ్ ఉందా అని ప్రశ్నించారు.ముద్ర, దిశ తో పాటు పలు పత్రికలు ఈ కోవకే వస్తాయి కదా అలాంటి వారికి సభ్యత్వం ఇవ్వడం ఎంతవరకు సబబు అన్నారు.కాప్రా లో అన్యాయానికి గురైన పాత్రికేయులకు టి డబ్ల్యూ జె ఎఫ్ అండగా నిలవాలని వారు కోరారు.సర్కిల్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి వారందరికీ మేమున్నామంటూ రాష్ట్ర,జిల్లా నాయకులు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎంపల్లి పద్మా రెడ్డి,ప్రసాద్, పటేల్ నరసింహ,యావపురం రవి,బెలిదే అశోక్,రామచంద్ర మూర్తి,కిరణ్,నరేష్,శుభ తెలంగాణ శ్రీనివాస్,వాణి, గాయత్రి,శ్రీనివాస్ రెడ్డి,సురేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా.. కాంగ్రెస్‌కు బుద్ధి ప్రసాదించు!

**కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నేటికీ 420 రోజులు పూర్తి**

**కాంగ్రెస్ 420 హామీలను గాంధీ వర్ధంతి సాక్షిగా నిరసన**

**శంషాబాద్ లో గాంధీ విగ్రహానికి నివాళులర్పించిన బిఆర్ఎస్ శ్రేణులు**

**రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి**



శంషాబాద్ వార్తమిర్రర్ : మహాత్మ కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి మంచి ఆలోచన ప్రసాదించి వారిచ్చిన 420 హామీలను వెంటనే నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించాలని రాజేంద్రనగర్ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి,ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం శంషాబాద్ పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ వద్ద పట్టణ అధ్యక్షులు మోహన్ రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు వర్ధంతి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యిందని మహాత్మా గాంధీ పేరు చెప్పుకొని రాజకీయం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి బుద్ధి ప్రసాదించాలని ఈ సందర్భంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు ఓటేశామా అని ప్రజలు ఇప్పుడు బాధపడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసినందుకు చాలా పాపం చేశామని ప్రాయశ్చిత్తం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఎన్నో పథకాలు ప్రకటించి వాటిని అమలు చేయలేకపోయారని విమర్శించారు. లక్ష రూపాయలు తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. వితంతువులకు, వృద్ధులకు ఇతరులకు పింఛన్లు పెంచారా అని నిలదీశారు..? రైతుబంధు ఇప్పటికీ రెండు సార్లు దుమ్మా కొట్టారని వివరించారు. 12 వేల జీవనభృతి ఎన్నో హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అడిగేందుకు కూడా ఇప్పుడు సిద్ధంగా లేరని ఎన్నికల్లో ఎప్పుడైతే కాంగ్రెస్ నాయకులు గ్రామాలకు వస్తారు అప్పుడే కరువు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. బాధ్యతా యుతమైన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీని సంక్షేమ పథకాల అమలు కోరుతున్నామని కాంగ్రెస్ పార్టీ మారితే వచ్చేసారి కూడా అధికారం వారికి వస్తుందని ఇందులో తాము స్వార్థం కోరుకోవడం లేదని, తాము ప్రజలకు మాత్రం మంచి జరగాలని కోరుకుంటున్నామని స్పష్టం చేశారు. గతంలో తాము చేసిన మంచి పనులకు రెండవసారి కూడా ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందామని గుర్తు చేశారు. అలా ప్రజలకు మంచి చేసి మీరు కూడా మార్పు చెందాలని ఆశించారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేయాలన్నదే తమ డిమాండ్ అని చెప్పారు. ఇచ్చిన ప్రతి హామీకి గాంధీ పేరు చెప్పుకొని రాజకీయం చేశారని ఇప్పుడు ఆ గాంధీ సాక్షిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 420 రోజులు అయ్యిందని అందుకే వారిచ్చిన 420 హామీలు కూడా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కారం పిఎసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్, గౌస్ పాషా, దీపా మల్లేష్, కొనమల్ల శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, శంకర్ రెడ్డి, రాజారెడ్డి, రాజేందర్,రమేష్, చరణ్,వెంకట్ రెడ్డి, హనుమంతు, కూడెపు అశోక్ బిక్య నాయక్,వీరాచారి, కృష్ణ, రాజు నాయక్, ఆంజనేయులు, మురళి కృష్ణ, జంగారావు, లక్ష్మణ్ నాయక్ గోపాల్ మహేష్, రాఘవేందర్, శివశంకర్ రెడ్డి, పవన్,రామ్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ మంత్రి నారా లోకేశ్

'మన మిత్ర' ప్రజల చేతిలోని ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, మాది ప్రజాప్రభుత్వం నినాదంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించడం జరుగుతోంది అని మంత్రి లోకేశ్ అన్నారు.



**ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదనే వాట్సాప్ గవర్నెన్స్**

యువగళం పాదయాత్రలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం కలిగింది. ఉదయం బస్సు దిగి పాదయాత్ర ప్రారంభించినప్పటి నుంచి మళ్లీ తిరిగి బస్సు ఎక్కేవరకు ప్రజలతో, కార్యకర్తలతో, నాయకులతో ఉన్నా. వారి సమస్యలు విన్నా. రైతులు, మహిళలు, విద్యార్థులు, కులవృత్తుల వారిని కలవడం జరిగింది. వారంతా ఒక్కటే అడిగారు.. కుల ధృవీకరణ పత్రం ఇన్నిసార్లు ఎందుకు తీసుకోవాలి అని. ఆదాయ ధృవపత్రం కోసం మళ్లీ అధికారుల వద్దకు ఎందుకు వెళ్లాలని అడిగారు. పవర్ బిల్లు చెల్లించాలంటే ఎందుకు సీమ్ లెస్ గా చెల్లించలేకపోతున్నాం? బస్సు ఎక్కిన తర్వాతే ఎందుకు టికెట్ తీసుకోవాలి? ముందే తీసుకోకూడదా? అని పదేపదే నన్ను అడిగారు. గత ఐదేళ్ల పాలనలో సర్టిఫికెట్లు రానివ్వకుండా చేశారు. దుగ్గిరాల మండలంలో ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీ చేసిన టీడీపీ అభ్యర్థికి నాటి ప్రభుత్వం కావాలని సర్టిఫికెట్ ఇవ్వలేదు. వ్యవస్థలో లోపాలను సరిచేయాలని భావించా. ధృవపత్రాల కోసం ఎవరూ ఇబ్బంది పడకూడదు అనే ఆలోచనతో మొదలైంది. ప్రతి ఇంట్లో, జేబులో స్మార్ట్ ఫోన్ ఉంది. 60 శాతం మందికి స్మార్ట్ ఫోన్ ఉంది. వారంతా వాట్సాప్ ఇన్ స్టాల్ చేసుకుంటారు. వాట్సాప్ తో వర్క్ చేయాలని యువగళం పాదయాత్ర సమయంలోనే అనుకున్నా. దీంతో మెటా ఇండియా హెడ్ సంధ్య గారిని కలిసి మాట్లాడడం జరిగింది. ప్రపంచంలో ఎక్కడా ఇన్ని సేవలు ఒకే ప్లాట్ ఫాం ద్వారా తీసుకురాలేదు. ప్రభుత్వ పరంగా కూడా ఎక్కడా లేదు. మీరు చేయగలుగుతారా? అని అడిగారు. గతేడాది అక్టోబర్ 22న ఢిల్లీలో మెటా సంస్థతో ఒప్పందం చేసుకోవడం జరిగింది. ఆ రోజు నేను ఛాలెంజ్ ను స్వీకరించాను. డిసెంబర్ నాటికి లాంఛ్ చేస్తామని చెప్పడం జరిగింది. ఎంఓయూ జరిగిన మూడు నెలల 9 రోజుల తర్వాత లాంఛ్ చేస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు.

**మొదటి విడతలో అందుబాటులోకి 161 రకాల పౌర సేవలు**

వాట్సాప్ గవర్నెన్స్ కు 36 శాఖలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఇది చాలా క్లిష్టతరమైన పని. మొదటి విడతలో 161 పౌర సేవలు అందుబాటులోకి తీసుకువస్తున్నాం. రెండో విడతలో 360 పౌర సేవలు ప్రారంభిస్తాం. ప్రభుత్వం, ప్రజల మధ్య వారధి వాట్సాప్ గవర్నెన్స్. రియల్ టైంలో ధృవపత్రాలు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుంటుంది. సర్టిఫికెట్లు అందజేసినప్పుడు వాటిపై ప్రత్యేక క్యూఆర్ కోడ్ ఉంటుంది. ఆ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే ఏపీ గవర్నమెంట్ వెబ్ సైట్ కు ఆ లింక్ వెళ్తుంది. దీంతో నకిలీ సర్టిఫికెట్లకు ఆస్కారం ఉండదు. బ్లాక్ చైన్ టెక్నాలజీ కూడా త్వరలోనే తీసుకురావాలని మేము నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇప్పుడు నెంబర్ సెలెక్షన్ ద్వారా రెవెన్యూ, మున్సిపల్, ఎండోమెంట్ సర్వీసులతో పాటు అనేక సర్వీసులు తీసుకువచ్చాం. రెండో దశలో ఏఐ బాట్, వాయిస్ ద్వారా కూడా అమలు చేస్తాం. ప్రపంచంలోనే వాట్సాప్ గవర్నెన్స్ అమలు చేస్తున్న తొలి రాష్ట్రం మనది. దీనికి మరింత మెరుగులు దిద్దాల్సిన అవసరం ఉంది. ఇంకా నేర్చుకోవాల్సినవి చాలా ఉన్నాయి. లోటుపాట్లు సరిచేసుకుని మరింత మెరుగ్గా దీనిని తీర్చిదిద్దుతాం. రియల్ టైం గవర్నెన్స్ లో కూడా అన్ని శాఖల నుంచి సమాచారాన్ని తీసుకుని క్రోడీకరిస్తున్నాం. డేటా లేక్ క్రియేట్ చేసి సీమ్ లెస్ సర్వీసెస్ అందిస్తాం. గత మూడు నెలలుగా మా టీం అహర్నిశలు కష్టపడ్డారు. గత 15 రోజులుగా టెస్టింగ్ చేస్తున్నాం. ఇంకా మెరుగులు దిద్దాలని నాకు అర్థమైంది. ఇదొక ప్రయాణం. ఆరు నెలల్లో ఐడియల్ ప్రొడక్ట్ గా తీర్చిదిద్దుతాం. అన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. పాదయాత్ర హామీని నిలబెట్టుకున్నా. ఆరు నెలల్లో ఎంతమార్పు వస్తుందో ప్రజలే చూస్తారు అని మంత్రి లోకేశ్ చెప్పుకొచ్చారు. మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్, హెడ్ సంధ్య దేవనాథన్ మాట్లాడుతూ.. ఈ రోజు మీ మధ్య ఉండటం చాలా ఆనందంగా ఉంది. 'మన మిత్ర' వాట్సాప్ సేవలు ప్రారంభించడం జరుగుతోంది. ప్రతి ఒక్కరి జీవితంలో వాట్సాప్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. 'మన మిత్ర' ద్వారా 161 పౌర సేవలను ప్రతి ఒక్కరికీ అందిస్తాం. ప్రజలు సులభంగా వినియోగించేలా వాట్సాప్ గవర్నెన్స్ ను రూపొందించాం. వాట్సాప్ గవర్నెన్స్ సేవల కోసం చాలా కృషిచేశామన్నారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి మన మిత్రను మరింత మెరుగ్గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. వాట్సాప్ డైరెక్టర్, ఇండియా హెడ్ రవి గార్గ్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తున్నాం. అయితే సింగిల్ ప్లాట్ ఫామ్ పై అన్ని రకాల సేవలు అందించడం ఎక్కడా లేదు. 'మన మిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ ను మరింత అభివృద్ధి చేసి మరిన్ని సేవలు అందుబాటులోకి తీసుకువస్తాం. హాయ్ అని టైప్ చేయడం ద్వారా ప్రజలు సులభంగా పౌరసేవలను పొందవచ్చని అన్నారు. ప్రస్తుతం 161 రకాల సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని, ఆర్టీజీఎస్ సీఈవో కె. దినేశ్ తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌ను పట్టించుకోని ప్రభుత్వ వైఖరిని ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా?: కేటీఆర్

**హైదరాబాద్ నగరానికి నిధులివ్వడం లేదని ప్రశ్నిస్తే గెంటేస్తారా? అని నిలదీత**

**కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు కార్పొరేటర్ల గొంతు నొక్కుతారా? అని ఆగ్రహం**

**అరెస్టులతో అణగదొక్కాలని చూస్తే గుణపాఠం తప్పదని హెచ్చరిక**

జీహెచ్ఎంసీ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ కార్పొరేటర్ల అరెస్ట్‌పై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. పాలకమండలి సమావేశంలో హైదరాబాద్ నగరాన్ని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించినందుకు కార్పొరేటర్లను అరెస్ట్ చేయడం దుర్మార్గమన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ నగ రానికి నిధులు ఇవ్వడం లేదని, కోటి మంది నగర ప్రజల తరఫున ప్రశ్నిస్తే బయటకు గెంటేస్తారా? అని నిలదీశారు. గత సంవత్సరం కేటాయించిన బడ్జెట్ నిధులను కనీసం ఖర్చు చేయకుండా, మరోసారి అవే కాగితాలపై అంకెలు మార్చి గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ మోసాన్ని అడ్డుకున్నందుకు తమ కార్పొరేటర్ల గొంతును నొక్కుతారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి కనీస ప్రజా సౌకర్యాలను కూడా సరిగ్గా నిర్వహించలేని జీహెచ్ఎంసీ అసమర్థ తీరును ప్రశ్నిస్తే ఈ ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతోందన్నారు. హైదరాబాద్ నగర ప్రజల సమగ్ర అభివృద్ధి కోసం గత ప్రభుత్వం ప్రారంభించిన అన్ని అభివృద్ధి కార్యక్రమాలను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అప్పటివరకు ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని, పురపాలక శాఖకు బాధ్యత వహిస్తున్న ముఖ్యమంత్రిని నిలదీస్తూనే ఉంటామన్నారు. అరెస్ట్ చేసిన కార్పొరేటర్లను, పార్టీ నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, అరెస్టుల పేరుతో ప్రజాప్రతినిధులను అణగదొక్కాలని చూస్తే, ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



## భుజంగరావు, రాధాకిషన్‌రావుకు బెయిల్

**ఫోన్‌ట్యాపింగ్ కేసులో హైకోర్టు ఉత్తర్వులు**

**పలు షరతులు విధించిన న్యాయస్థానం**

**మరో నిందితుడు శ్రవణ్‌కుమార్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు**

హైదరాబాద్: రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్‌ట్యాపింగ్ కేసులో నిందితులు మాజీ అడిషనల్ ఎస్పీ నాయిని భుజంగరావు, మాజీ డీసీపీ రాధాకిషన్‌రావులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఇదే కేసులో తాజాగా సుప్రీంకోర్టు మరో నిందితుడికి ఇచ్చిన బెయిల్‌ను, నిందితులు సుదీర్ఘ కాలం జైలులో ఉన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుని ఉత్తర్వులిస్తున్నట్లు పేర్కొంది. అయితే, కోర్టు నిందితులకు పలు షరతులు విధించింది. రూ.లక్ష చొప్పున సొంత పూచీకత్తు, 2 ష్యూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. 8 వారాలపాటు ప్రతీ సోమవారం ఉదయం 11 గంటలకు ఎస్‌హెచ్‌ఓ ముందు హాజరుకావాలని స్పష్టం చేసింది. ఆ తర్వాత కూడా అవసరమై విచారణాధికారి కోరితే హాజరుకావాలని తెలిపింది. నిందితులు తమ పాస్‌పోర్టులను వెంటనే ట్రయల్‌కోర్టుకు సమర్పించాలని చెప్పింది. పోలీసుల దర్యాప్తునకు సహకరించాలని, సాకుక్ష్యులను బెదిరించడం, కలవడం, దర్యాప్తును ప్రభావితం చేయడం లాంటివి చేయవద్దని, మీడియాతో కేసు గురించి మాట్లాడవద్దని హైకోర్టు స్పష్టం చేసింది.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు

**స్టీల్ ప్లాంట్ ను నెంబర్ వన్ ప్లాంట్ గా మారుస్తామని వ్యాఖ్య**

**మూడు నెలల్లోగా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామన్న కేంద్ర మంత్రి : కుమారస్వామి**



ఆధునికీకరణ, విస్తరణ తర్వాత విశాఖ స్టీల్ ప్లాంట్ కు ఆర్థిక కష్టాలు మొదలయ్యాయని కేంద్ర ఉక్కు మంత్రి కుమారస్వామి తెలిపారు. విస్తరణ కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న అప్పులు భారంగా మారాయని చెప్పారు. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాటాలు ప్రారంభమైన తర్వాత ఉత్పత్తి తగ్గిందని అన్నారు. ప్రస్తుతం స్టీల్ ప్లాంట్ కు రూ. 35 వేల కోట్ల అప్పులు ఉన్నాయని తెలిపారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, ప్లాంట్ ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. ప్లాంట్ ను సమర్థవంతంగా నిర్వహించి నెంబర్ వన్ ప్లాంట్ గా మారుస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీని సమర్థవంతంగా వినియోగించడంపై రోడ్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని చెప్పారు. కార్మికుల సమస్యలను మూడు నెలల్లోగా పరిష్కరిస్తామని, సహకరించాలని కోరానని... దానికి యూనియన్లు అంగీకరించాయని తెలిపారు. 15 రోజుల్లోగా వర్కింగ్ ప్లాన్ ప్రకటిస్తామని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను పటిష్టం చేయడం తమ ముందున్న ప్రధాన కర్తవ్యమని అన్నారు.

# ప్రభుత్వ స్థలాలు నాళాలు రోడ్లు కబ్జా చేస్తే జైలుకే

## చర్లపల్లి ఇందిరమ్మ గృహకల్పలో ఆక్రమణల కూల్చివేత





కాప్రా,వార్త మిర్రర్,జనవరి 30: ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు జరిపితే సహించేది లేదని కబ్జాదారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కాప్రా మండల తాసిల్దార్ సుచరిత హెచ్చరించారు.చర్లపల్లి ఇందిరమ్మ గృహకల్ప కాలనీలో సెప్టిక్ ట్యాంకులను కబ్జా చేసి రాత్రికి రాత్రే నిర్మాణాలు జరుపుతున్నారని చర్యలు చేపట్టాలంటూ రెండు రోజుల క్రితం మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ కు చర్లపల్లి కాలనీల సమాఖ్య ఫిర్యాదు చేశారు.చర్లపల్లి ఇందిరమ్మ గృహకల్ప కాలనీలోని ఆక్రమణలపై తీవ్రంగా స్పందించిన తాసిల్దార్ సుచరిత క్షేత్రస్థాయిలో పరిశీలించి గురువారం కట్టడాలను కూల్చివేశారు.సెప్టిక్ ట్యాంకులను ఆక్రమించి రాత్రికి రాత్రే నిర్మించిన ప్రహరీ గోడను గేట్లతో సహా జెసిబి తో రెవిన్యూ సిబ్బంది తొలగించారు.అక్రమ నిర్మాణాలను చేపట్టిన వారిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కాప్రా తాసిల్దార్ సుచరిత పేర్కొన్నారు.ప్రభుత్వ స్థలాల ఆక్రమణకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆమె హెచ్చరించారు.



## తార్నాకలో కస్తూరి బాయి సంస్కరణ సభ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 30.. కస్తూరి బాయి సంస్కరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం తార్నాకలో వివిధ సేవా కార్యక్రమాలను బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్, సంఘ సేవకులు ఆకుల నాగభూషణం ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకులు నాగభూషణం ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ కస్తూరిబాయి పేరుతో తాము ప్రతి సంవత్సరం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఆమెను స్మరించుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేష్ గౌడ్, ఆకుల మాధవి,( మాయ) బండారి మహేష్, కరుణాకర్,లింగం, సత్యనారాయణ, శ్రీనివాస్, చిచ్చా యాదగిరి, భాస్కర్ గౌడ్, జవాజు రాజనర్సింహ, జుబేర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# దారుణమైన డ్రైనేజీ వ్యవస్థతో అరిగోస అనుభవిస్తున్నాం .. పార్సీ గుట్ట బస్తీ వాసుల వెతలు



### సత్వరమే పరిష్కరించాలని గ్రేటర్ హైదరాబాద్ అధికారులకు డిమాండ్..

### దాసు సురేశ్ - వ్యవస్థాపక అధ్యక్షులు బీసీ రాజ్యాధికార సమితి....

హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : హైదరాబాద్ బస్తీలలో నివాసం ఉంటున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల సమ స్యలను పరిష్కరించే విధంగా కొనసాగుతున్న బీసీ రాజ్యా ధికార సమితి బస్తీ బాట పద్మశాలిసంఘం,అశోక్ నగర్, సికింద్రాబాద్ నియోజకవర్గంలో కొనసాగింది. ఈ బస్తీబాట ప్రోగ్రాంలో స్థానికులు అనేకమంది గ్రామ ప్రాంతాల నుంచి హైదరాబాద్ వచ్చి,స్థిరపడినామని తెలిపారు. ఇక్కడ నివాసం ఉంటున్నటువంటి ప్రజలకు మురికి కాలువ, అపరిశుభ్రత, కరెంటు పోల్స్, బస్తీ దవాఖాన సమస్యలు తీవ్రంగా ఇబ్బంది పెడుతున్నాయని , పలుమార్లు తమ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా సమస్యల పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు . స్థానిక నాయకులు సాయి కృష్ణ మాట్లాడుతూ రేషన్ కార్డులు లేవని, సబ్సిడీ గ్యాస్ రావడం లేదని, జీరో కరెంట్ బిల్లు ఇవ్వటం లేదని,కొంతమందికి ఆధార్ కార్డులు కూడా లేవని, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్లై చేసిన రాలేదని, ఓటర్ ఐడి లు కూడా లేవని, వీధి దీపాలు రావడం లేదు,వృద్ధాప్య పింఛన్లు, వితంతువు పింఛన్లు అర్హులైన వారికి కూడా అందటం లేదన్నారు .ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో అందటం లేదు.యువతకు ఉపాధి పథకాలు లేవు. వీటితోపాటు మురుగునీటితో వరదలు వచ్చిన సందర్భంలో ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన బిసి రాజ్యాధికార సమితి వ్యవస్థాపకులు దాసు సురేష్ మాట్లాడుతూ ప్రతి ఇంటికి తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన విధంగా కాలుష్యాన్ని నివారించడానికి .ప్రతి ఇంటికి ఆటోకానీ,ఎలక్ట్రిక్ కారు కానీ ఇచ్చి, మహిళలకు కుట్టు మిషన్లు ఇచ్చి ,దరిద్ర రేఖకు దిగువన ఉన్న ఉన్నటువంటి కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించి కేంద్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని అన్నారు. పై సమస్యల గురించి కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల సాధన చేస్తానని,పరిశుభ్రతకు దోమలు,ఈగలకు తక్షణమే చర్య తీసుకునేలా మాట్లాడతానని , హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షురాలు బండారు పద్మావతి, రాధిక, భాగ్యలక్ష్మి, దుర్గేష్, సాయి కృష్ణ, సంతోష్, సురేష్ , బొమ్మ నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

### అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోదుల లింగస్వామి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 30 : చౌటుప్పల్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అభినవ్ అంబేద్కర్ మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు రావడం మాదిగ జాతికి ఎంతో గర్వకారణమని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు బోదుల లింగస్వామి అన్నారు. వలిగొండ రోడ్డు ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. తనంతరం మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ రెండు తెలుగు రాష్ట్రాల్లో 30 సంవత్సరాలుగా అనేక సామాజిక ఉద్యమాలను సృష్టించి, ఉద్యమ ఫలాలను ప్రజలకు అందించిన గొప్ప వ్యక్తి అని ఆయన అన్నారు. ఆరోగ్య శ్రీ, వృద్ధాప్య, వికలాంగుల పింఛన్లు లాంటి పథకాలు రావడానికి మంద కృష్ణ మాదిగ కారణమని అన్నారు. కేవలం మాదిగల కోసమే కాకుండా సబ్బండ కులాల హక్కుల కోసం ఉద్యమించి, అనేక నిర్బంధాలను ఎదుర్కొన్న వ్యక్తని ఆయన అన్నారు.30 సం,,రాల ఉద్యమ సూర్యుడికి పద్మశ్రీ రావడం యావత్ జాతి గర్విస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, ఆరుట్ల యాదయ్య, బోదుల బిక్షపతి, బోదుల రాంచంద్రం,బోయ దేవేందర్, ఉదరి నర్సింహా,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ అంబేద్కర్ సంఘం ప్రధాన కార్యదర్శి ఆరుట్ల శేఖర్, పురు నరేష్, ఆరుట్ల రాజు,బోదుల గణేష్, ఆరుట్ల విగ్నేష్, ఉదరి రాకేష్,తదితరులు పాల్గొన్నారు..

# ఉచిత వైద్యశిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### నాగవరం ప్రభాకర్ రావు సేవలు చిరస్మరణీయం

### దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్

దేవరకొండ జనవరి 30 వార్త మిర్రర్ : ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం దేవరకొండ మండలం కొండబిమానపల్లి గ్రామంలోని దొంతినేని సంపతమ్మ కళ్యాణ మండపంలో నాగవరం ప్రభాకర్ రావు గారి జ్ఞాపకార్థం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉచిత వైద్య శిబిరాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు.లయన్స్ క్లబ్ వారు చేస్తున్న సేవలు అభినందనీయం అని ఆయన అన్నారు.నాగవరం ప్రభాకర్ రావు సేవలు చిరస్మరణీయం అని ఆయన అన్నారు.పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడిన వ్యక్తి ప్రభాకర్ రావు అని ఆయన అన్నారు.ప్రభాకర్ రావు కుటుంబానికి అండగా ఉంటా అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పీ



ఏ సీఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు టి వి ఎన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,నాగవరం మహేష్ రావు,నీల రవికుమార్, జెల్ల రేణు గౌడ్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ,లక్కమరపు మల్లయ్య,నీల బుచ్చయ్య,బొడ్డుపల్లి కృష్ణ,పొట్ట మధు,గుండాల వెంకట్,బోడ్డుపల్లి అంతయ్య,తదితరులు ఉన్నారు.


# పిసిబి అధికారులు క్లోజర్ ఆర్డర్ ఇచ్చిన కెమిక్ లైఫ్‌సైన్స్ పరిశ్రమ

### కెమిక్ లైఫ్ సైన్స్ పరిశ్రమకు పిసిబి క్లోజర్ ఆర్డర్

### క్లోజర్ ఆర్డర్ ఇచ్చినా నడుస్తున్న పరిశ్రమ - పట్టించుకోని అధికారులు

### రైతు దామోదర్ రెడ్డి సీఎంఓ, చీఫ్ సెక్రటరీ తదితరులకు ఫిర్యాదు

### నామమాత్రంగా స్పందించిన పిసిబి అధికారులు




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 30 : చౌటుప్పల్ డివిజన్ పోచంపల్లి మండలం దోతిగూడెం గ్రామపంచాయతీలోని కెమిక్ లైఫ్ సైన్స్ పరిశ్రమకు రైతు గుమ్మి దామోదర్ రెడ్డి సీఎంఓ, చీఫ్ సెక్రటరీ తదితరులకు చేసిన ఫిర్యాదుల మేరకు నెల రోజుల తర్వాత స్పందించిన అధికారులు చివరకు ఈనెల 28వ తేదీన మూడు నెలల పాటు మూసివేయాలని క్లోజర్ ఆర్డర్ ఇస్తూ యాజమాన్యం కు, పరిశ్రమకు విద్యుత్తును నిలిపివేయాలని విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కానీ పరిశ్రమకు విద్యుత్ అధికారులు విద్యుత్ సరఫరాలను నిలిపి వేయలేదు, పరిశ్రమను యాజమాన్యం మూసి వేయకుండా యథావిధిగా నడిపించుకుంటుండగా దానిని నియంత్రించాల్సిన పీసీబీ అధికారులు పరిశ్రమ యాజమాన్యంతో లాలూచీపడి నడుపుకునే వెసులుబాటు కల్పిస్తున్నారని ఫిర్యాదుదారుడు భూమి దామోదర్ రెడ్డి ఆరోపించారు. పరిశ్రమ యాజమాన్యం ట్యాంకర్ల ద్వారా రసాయన వ్యర్థాలను తరలించి, మూసి నది తదితర బహిరంగ ప్రదేశాలలో వదిలి వేసినారని, కొన్ని నెలల క్రితం 38 ట్యాంకర్ల ద్వారా రసాయన వ్యర్థాలను తరలించి బహిరంగంగా వదిలివేసినందుకు పరిశ్రమను శాశ్వతంగా మూసివేస్తూ, బాధ్యులైన పరిశ్రమ యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సి ఉండగా పరిశ్రమల యాజమాన్యాలతో అవగాహన కుదుర్చుకున్న అధికారులు కేవలం ఎన్విరాన్మెంటల్ కంపెన్సేషన్ కట్టలేదని క్లోజర్ ఆర్డర్ ఇస్తున్నారు. పరిశ్రమ ఏర్పాటు అయిన నాటి నుండి కాలుష్యానికి పాల్పడుతూనే ఉన్నప్పటికీ, ఫిర్యాదుల మేరకు కంటి తుడుపు చర్యగా జరిమానా విధించడం తాత్కాలికంగా క్లోజర్ ఆర్డర్ ఇవ్వడం, క్లోజ్ ఆర్డర్ ఇచ్చిన సమయంలో కూడా పరిశ్రమ నడుపుకోవటానికి వెసులుబాటు కల్పించడం అధికారులు చేస్తున్నారని దామోదర్ రెడ్డి ఆరోపించారు. తక్షణమే పరిశ్రమను మూసివేసి పరిశ్రమకు సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని దామోదర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు పట్టించుకోకపోతే బాధిత రైతుల అందరితో కలిసి తమ ఆందోళనలను ఉధృత చేస్తామని ఆయన హెచ్చరించారు.

# పేదలకు వైద్యం అందించడమే నా ప్రధాన లక్ష్యం

### డాక్టర్లు సమయపాలన పాటించే విధంగా చూస్తా.. డాక్టర్ రవి ప్రకాష్ ఆసుపత్రి సూపర్డెంట్

దేవరకొండ జనవరి 30 వార్త మిర్రర్ :: తనకు ఎలాంటి ప్రైవేట్ ఆస్పత్రి గాని క్లినిక్ లాంటివి లేవని కేవలం ప్రజలకు మెరుగైన వైద్యం అందించడం కోసమే ఈ వృత్తి ఎంచుకున్నానని, తనతో పాటు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్లు సమయపాలన పాటించే విధంగా చూస్తానని దేవరకొండ ప్రాంతీయ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రవి ప్రకాష్ అన్నారు, గురువారం స్థానిక మీడియా బృందం ఆస్పత్రి లోని సమస్యలపై ఆయనను కలిసి పలు వివరాలు అడిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు లేవని చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికీ వాటిని త్వరలో పరిష్కరిస్తారని తెలిపారు. బుధవారం వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్ ఆసుపత్రిని సందర్శించిన సమయంలో ఆస్పత్రిలోని కొన్ని దీర్ఘకాలంకంగా ఉన్న సమస్యలను ఆయనకు వివరించగా రక్త పరీక్షలు నిర్వహించే ఆరు లక్షల విలువైన ఆటో అనలైజర్స్, మరియు మంచినీటి కొరత తీర్చడానికి బోరు మోటర్, గర్భిణీ స్త్రీలు కూర్చోవడానికి 25 స్టీల్ బెంచీలు, ఒక డెంటల్ చేర్, మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే జనవరి నెలలో మొత్తం 115 ప్రసవాలకు గాను 42 సీజరేషన్ ఆపరేషన్లు చేసి 73 సాధారణ ప్రసవాలు చేసినట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా దేవరకొండ ప్రాంతీయ ఆసుపత్రి కి వచ్చే గర్భిణీల కు సాధారణ ప్రసవాలు చేయడానికి ఆసుపత్రి సిబ్బంది ప్రత్యేక చొరవ తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక ముందు ప్రాంతీయ ఆసుపత్రి డాక్టర్లు సమయపాలన పాటించే విధంగా చర్యలు తీసుకోనట్లు తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధిలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మరియు ప్రజాప్రతినిధుల సహకారంతో ఆసుపత్రి లోని పరికరాల కొరతను తీర్చ నున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే బాలునాయక్ ప్రత్యేక చొరవ తీసుకొని త్వరలో 100 పడకలుగా ఉన్న ఆసుపత్రి 200 పడకలుగా



అప్ గ్రేడ్ చేసి దేవరకొండ నియోజకవర్గం లోని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఎమ్మెల్యే బాలు నాయక్ కృషి ఎనలేనిదని ఆయన అన్నారు. దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి రోజుకు దాదాపు 609 అవుట్ పేషెంట్లు వస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఇన్ పేషెంట్లుగా సాధారణ రోగులు మరియు డెలివరీ అయిన వారితో కలిపి 100 మంది దాకా ఉన్నారని తెలిపారు. ఆసుపత్రి పరిశు భ్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యంగా దేవరకొండ ప్రాంతీయ ఆసుపత్రిలో ఉన్న డాక్టర్ల అందరి సహకారంతో ప్రజలకు ఆరోగ్యకరమైన సేవలను అందించి ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు,

# ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలి

## బి.ఆర్.ఎస్ నాయకులు మహాత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం



వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 30 : జాతిపిత మహాత్మాగాంధీ గారికి.. శిరస్సు వంచి పాదాభివందనాలు..ఓ మహాత్మా..ఈ అసమర్థ ప్రభుత్వం కళ్లు తెరిపించు.. ఈ దద్దమ్మ కాంగ్రెస్ కు దారి చూపించు..ఈ చేతకాని సర్కారుకు బుద్ధి ప్రసాదించు.. ఈ అసమర్థ ముఖ్యమంత్రికి జ్ఞానోదయం కలిగించు..మీ అడుగుజాడల్లో స్వరాష్ట్రాన్ని సాధించి, మీ ఆశయాలే స్ఫూర్తిగా బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణను ప్రగతిపథంలో నడిపించాం.. సబ్బండ వర్ణాల సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో విప్లవాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం.. తెలంగాణ రాష్ట్ర ముఖచిత్రాన్ని, తెలంగాణ ప్రజల బతుకు చిత్రాన్ని సమూలంగా, సమున్నతంగా మార్చి దేశంలోనే ఒక ఆదర్శ రాష్ట్రంగా, అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దాం.. అయితే అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సరిగ్గా ఈ జనవరి 30న 420 రోజులు పూర్తిచేసుకుంటోంది. మోసపూరిత వాగ్దానాలతో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ప్రతినిత్యం ప్రజలను వంచిస్తూనే ఉన్నారు. ఎన్నికల్లో పంచిన గ్యారెంటీ కార్డుకు, ఇచ్చిన 420 హామీలకు పాతరేసి అటెన్షన్ డైవర్షన్ డ్రామాలతో కాలం వెళ్లదీస్తున్నారు. దేశానికి వెన్నుముక అయిన రైతుకు తెలంగాణలోని రేవంత్ సర్కారు వరుస వెన్నుపోట్లు పొడుస్తోంది. రైతు భరోసా కింద 15 వేలు ఇస్తామని నమ్మబలికి ఏడాదిపాటు ఊరించి ఊరించి చివరికి 6 వేలే ఇస్తామని ఉసూరుమనిపించింది. చివరికి వానాకాలం పెట్టుబడి సాయం ఎగ్గొట్టి రైతులను మళ్లీ అప్పుల పాలు చేసింది. ఎరువులు, విత్తనాల కోసం మళ్లీ క్యూలైన్లు, వేళాపాళా లేని కరెంట్ కోతలు, వరికి 500 బోనస్ పేరిట బోగస్ మాటలు, ఇవన్నీ కపట కాంగ్రెస్ పాలనలో రైతన్నకు ఈ 420 రోజుల్లో ఎదురైన చేదు అనుభవాలు. ఓవైపు రుణమాఫీ మోసం.. మరోవైపు పెట్టుబడి భారం తట్టుకోలేక ఇప్పటికే 410 మందికి పైగా రైతుల బలవన్మరణాలకు కారణమైంది ఈ కాంగ్రెస్ సర్కారు. మరోవైపు నేతన్నలకిచ్చిన హామీలను కూడా తుంగలో తొక్కడంతో చేనేత బతుకులు చితికిపోతున్నాయి. మహిళలకు ప్రతినెలా రూ.2500 ఇస్తామని, కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం అందిస్తామని మోసం చేయడంతో ఆడబిడ్డలు రగిలిపోతున్నారు. వృద్ధులు, వితంతువుల పింఛన్లు 4 వేలకు పెంచుతామని నమ్మబలికి ఏడాదైనా ఉలుకూ పలుకూ లేని సర్కారు తీరుపై ప్రజలు దుమ్మెత్తిపోస్తున్నారు. యువతకు 2 లక్షల ఉద్యోగాల హామీని, జాబ్ క్యాలెండర్ వాగ్దానాన్ని మొత్తంగా ముఖ్యమంత్రి గంగలో కలిపేశారు. చివరికి బీఆర్ఎస్ ప్రభుత్వం నింపిన ఉద్యోగాలను తన జేబులో వేసుకునే నీచ రాజకీయాలకు తెరతీశారు. యువత భవితను అంధకారంలోకి నెట్టి క్షమించలేని పాపాన్ని మూటగట్టుకున్నారు. 420 హామీల్లో ఒక్కటంటే ఒక్క వాగ్దానాన్ని కూడా 420 రోజులైనా సరిగా అమలు చేయని ఈ కాంగ్రెస్ సర్కారు మోసాలు రోజు రోజుకూ మితిమీరిపోతున్నాయి. గల్లీలో ఉండే కాంగ్రెస్ నేతలే కాదు.. ఢిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు కూడా గాలిమాటలు చెప్పి తెలంగాణ ప్రజలకు తీరని ద్రోహం చేశారు. గాలిమోటర్లో వచ్చి గ్యారెంటీ కార్డు పేరిట, డిక్లరేషన్ల పేరిట దగా చేశారు. అడ్డదారుల్లో అధికారం చేజిక్కించుకున్న తరువాత ఇప్పటివరకు ఆ నకిలీ గాంధీలు తెలంగాణ వైపు కనీసం కూడా కన్నెత్తి చూడలేదు..ఓవైపు రైతులను, మరోవైపు మహిళలను, ఇంకోవైపు వృద్ధులు, వికలాంగులను, 2 లక్షల ఉద్యోగాలిస్తామని యువతను, ఇలా ప్రతి వర్గాన్ని నయవంచనకు గురిచేసిన ఈ కాంగ్రెస్ సర్కారుకు ఇప్పటికైనా కళ్లు తెరిపించాలని మిమ్మల్ని సవినయంగా కోరుకుంటున్నాము. నమ్మి ఓటేసిన పాపానికి గొంతుకోసిన ఈ అసమర్థ సీఎంకు ఇప్పటికైనా మంచి బుద్ధి ప్రసాదించాలని వేడుకుంటున్నాము. దశాబ్దాలపాటు దగాపడ్డ తెలంగాణ బిడ్డలు మళ్లీ అవే కష్టాలు, అవే కన్నీళ్లలో చిక్కుకుని విలవిలలాడుతున్న వేళ ఈ దద్దమ్మ సర్కారుకు 420 హామీల్లో కొన్నైనా అమలుచేసే తెలివినివ్వాలని సవినయంగా ప్రార్థిస్తు రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ పాక్షన పట్టణంలోని మహాత్మ గాందీ గారి విగ్రహానికి వినవి పత్రం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మరియు పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ , ఏ.ఎం.సీ మాజీ ఛైర్మన్ ఎలగందుల ఉదయశ్రీ, మండల ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు, మండల మహిళ విభాగం అధ్యక్షురాలు స్పందన సాగర్ రావు, మాజీ కౌన్సిలర్లు మారం పెల్లి సాయికుమార్, కన్నక మహేందర్, మండల సమన్వయ సమితి సభ్యులు సురేందర్ నాయక్, కొల్లూరి వేణు, మాజీ ఎంపీటీసీ లు దొంతి నాగరాజు, రాజేందర్ గౌడ్, మండల మైనార్టీ అధ్యక్షులు చాంద్ పాషా, ఎస్సీ విభాగం అధ్యక్షులు నీరటి శ్రీను, మండల బి.ఆర్.ఎస్ నాయకులు లక్ష్మీ , ఆడెపు కృష్ణ, రొట్టే శ్రీనివాస్, డా? రఘునాథ్, చంద్రకంటి రవి, కోల కుమార్, శివనీతి గంగారెడ్డి, రాంచంద్రం, వినోద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసిన టిఆర్ఎస్ నేతలు

ఎల్బీనగర్,30 జనవరి: ఎల్బీనగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి వెన్ను పూస సర్జరీ కావడంతో గత కొన్ని రోజులుగా ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నాడు. ఈ గురువారం గచ్చిబౌలిలోని ఎమ్మెల్యే నివాసం వనస్థలిపురం డివిజన్ టిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు పరామర్శించారు. వారి ఆరోగ్యం బాగుండాలని త్వరగా కోలుకుని ప్రజా సేవలో మరింత ఉత్సాహంగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ పుష్పగుచ్చం అంద జేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కిషోర్, శ్రీనివాస్, సుదీప్, విజయ్, వంశీధర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## దశదిన కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీనాయకులు

సంస్థాన్ నారాయణపూర్ జనవరి 30:( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన సోమనబోయిన అశోక్ యాదవ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వారి దశదినకర్మ కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి, గుత్తా ప్రేమ్చందర్ రెడ్డిఈ యొక్క కార్యక్రమంలో యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏపూరి సతీష్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రత్తిపల్లి యాదయ్య చిలుకూరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు అందే నరేష్ యాదవ్ , సోమనబోయిన కృష్ణ కుమార్ యాదవ్,మల్లేష్ యాదవ్,ఆయిలయ యాదవ్,రమేష్ యాదవ్,నిరంజన్ యాదవ్, చందు యాదవ్, పున్నం రాములు తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి

### రంగారెడ్డి జిల్లా అదనపు ఆరోగ్య, వైద్య శాఖ అధికారి

ఎల్బీనగర్, 30 జనవరి : కుష్టు వ్యాధి నిర్మూలన కోసం కృషి చేస్తున్నామని అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. పాపారావు వెల్లడించారు. వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని మహాత్మా గాంధీ కుష్టి వ్యాధిగ్రస్తులకు చేసిన సేవలను భరించుకుంటూ శంషాబాద్ మండలం నర్కూడ కూడా గ్రామపంచాయతీలో గ్రామ సభ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారి డాక్టర్ పాపారావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మహాత్మా గాంధీ కుష్టి వ్యాధి రోగస్థులకు చేసిన సేవలను గుర్తు చేస్తూ కుష్టి వ్యాధి లక్షణాలు కలిగిన చికిత్స గురించి వివరించారు. ఆశా కార్యకర్తలు ఇంటింటికి చురుకుగా సర్వేలు నిర్వహించి కుష్టి వ్యాధి రోగులను వీలైనంత త్వరగా గుర్తించి తక్షణమే వైద్య సేవలు అందించాలని సూచించారు. ముందుగా గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. గాంధీజీకి శ్రద్ధాంజలి ఘటిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయ పూర్ణిమ, నరుకుడా గ్రామ వైద్యశాఖ




అధికారి డాక్టర్ దివ్య, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఉషా కిరణ్ రెడ్డి, జిల్లా పిఎమ్ఓ సులోచన, గ్రామపంచాయతీ కార్యదర్శి వజ్రాలింగం, నరు కూడా గ్రామ అధికారులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 77వ వర్ధంతి

దేవరకొండ జనవరి 30 వార్త మిర్రర్ : దేవరకొండ గాంధీ బజార్ నందు స్వాతంత్ర్యం సమరయోధులు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య దేవరకొండ లైన్స్ క్లబ్ అధ్యక్షులు వస్కుల సత్యనారాయణ.ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ గారు మన భారతదేశం స్వాతంత్ర్యం కోసం మన దేశాన్ని మనమే పరిపాలించాలని బ్రిటిష్ వారిని మన దేశం వదిలే పెట్టి పోయ్యే వరకు ఆహింస మార్గంలో శాంతియుతంగా వేలాది మందిని ఏకం చేసి 1947 ఆగస్టు 15న అర్ధరాత్రి 12 గంటలకు మన దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చి మన దేశానికి విముక్తి కల్పించి ప్రజలకు స్వేచ్ఛ తీసుకువచ్చిన జాతిపిత మహాత్మా గాంధీ అని వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ కౌన్సిలర్ పొట్ట సుగుణయ్య పొట్ట విజయ్ కుమార్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆరెకంటి యేసయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు అంకూరి శివ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అల్పాహారం సామాగ్రి అందజేత

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 30 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మైతాపూర్ కు చెందిన గంగుల శ్రీనివాస్-సారిక ల వివాహ వార్షికోత్సవం సందర్భంగా గంగుల సహృదయ్ పౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం సామాగ్రి ని ప్రధానోపాధ్యాయులు ముక్కాల మోహన్ రెడ్డికి గురువారం అందజేశారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల సమయం లో అల్పాహారం అందజేయడానికి 15 కిలోల అటుకులు, నూనె ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గిరిధర్, గంగారాజం, సహృదయ్ పౌండేషన్ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్, శివానీతి రమేష్, బూస రమేష్, వంగ ప్రశాంత్, గుగ్గిళ్ల గణేష్, పంచతి మహేష్, మాద నాగరాజు లు పాల్గొన్నారు.



## కళ్యాణ వేదిక, సహస్రా దీపాలంకరణ మండపానికి భూమిపూజ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 30 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని శివాలయ ఆవరణలో శివసేవకుల ఆధ్వర్యంలో భక్తుల సహకారంతో గురువారం శివపార్వతుల కళ్యాణ వేదిక, సహస్రా దీపాలంకరణ మండప నిర్మాణాలకు (సుమారు రెండు లక్షల యాభై వేల రూపాయలు) భూమిపూజ చేశారు. దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివసేవకులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దగట్టు జాతరకు భారీ నిధులు కేటాయించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరిన ఎంపి రఘువీర్ రెడ్డి

### యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లకు అధికారులను ఆదేశించిన సీఎం

మిర్యాలగూడ, జనవరి 30:-(వార్తమిర్రర్) : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నిర్వహించే పెద్దగట్టు(గొల్లగట్టు) జాతరకు భారీగా నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డిని నల్లగొండ ఎంపీ రఘువీర్ రెడ్డి కోరారు. గురువారం హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి ఈ మేరకు విన్నవించారు. స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 16 నుంచి పెద్దగట్టు జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఏర్పాట్లకు కావాల్సిన నిధుల ప్రణాళికలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జాతరకు దేశవ్యాప్తంగా భారీగా భక్తజనం తరలిరానున్న నేపథ్యంలో మౌలిక వసతులు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు తదితర ఏర్పాట్లు చేయనున్నారు. గత ప్రభుత్వాల హయాంలో తాత్కాలిక ఏర్పాట్లు చేసి చేతులు దులుపుకుంటున్నారు. కానీ ఈసారి శాశ్వత ప్రాతిపదికన పనులు చేయాలని సూచించారు. అవసరమైన చోట సీసీ రోడ్లు వేయాలని తెలిపారు. ఎంపీ రఘువీర్ రెడ్డి కి యాదవ సంఘం నాయకులు, మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారామ్ రమేష్ యాదవ్, యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పెద్దగట్టు జాతరకు సౌకర్యాలు కల్పించేలా నిధులు విడుదల చేయాలని ఎంపీని కోరుతూ వినతి పత్రం సమర్పించడంతో వెంటనే సీఎం రేవంత్ రెడ్డిని కలిసి పెద్దగట్టు జాతరకు నిధులు విడుదల చేయాలని కోరారు. స్పందించిన సీఎం రేవంత్రెడ్డి వెంటనే అధికారులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని నిధులు వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు.



## అడ్మిషన్ క్యాంపెనింగ్ పాల్గొన్న ఎస్.కే.ఎన్.ఆర్ డిగ్రీ అధ్యాపక బృందం

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 30 : శ్రీ కాసుగంటి నారాయణరావు ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జగిత్యాల అధ్యాపక బృందం జగిత్యాల జూనియర్ అడ్మిషన్ క్యాంపెనింగ్ లో భాగంగా రాయికల్ జూనియర్ కళాశాల లో డిగ్రీ కాలేజీ దర్శించండి మరియు చేరండి అనే నినాదానంతో విద్యార్థులకు కళాశాలలో ఉన్న వసతులు మరియు ఫ్యాకల్టీ గురించి చెప్పడం జరిగింది. అలాగే ఇటిక్యాలలో గల తెలంగాణ మోడల్ స్కూల్ లో సందర్శించి విద్యార్థిని విద్యార్థులకు అడ్మిషన్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఏ శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్ లెఫ్టినెంట్, పి. రాజు, జువాలజీ విభాగం, సాయి మధుకర్ రసాయన శాస్త్ర విభాగం, గోవర్ధన్ కామర్స్ విభాగం, కందుకూరు శ్రీనివాస్ ఎకనామిక్స్ విభాగం పాల్గొన్నారు.



## క్యాన్సర్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఉచిత ఆయుర్వేద మందుల పంపిణీ జీవన వైవిధ్య సదస్సు

మిర్యాలగూడ జనవరి 30,:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం గ్రామంలో ఫిబ్రవరి 4న క్యాన్సర్ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ఉచిత ఆయుర్వేద మందులు పంపిణీ, బయో ఎంజైమ్ ఫౌండేషన్ ప్రారంభిస్తామని, జీవన వైవిధ్య సదస్సు నిర్వహిస్తామని మిర్యాలగూడ బోధి ఆయుర్వేద వైద్య సంస్థ వ్యవస్థాపకులు, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు పండిట్ ఎం. శ్రీనివాస్ తెలిపారు. గురువారం స్థానిక వైద్యశాలలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యక్రమానికి 12 జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. క్యాన్సర్ (రాచపుండు)వ్యాధి నివారణకు ఆయుర్వేదంలో మొదటి నుంచి మూలికా వైద్య ముందని ఆయన తెలిపారు. క్యాన్సర్ వ్యాధి నివారణకు తాను సిద్ధం చేసిన మందులను రోగులు శిబిరంకు వచ్చి తీసుకోవాలని, సహకరించాలన్నారు. తన వైద్యంతో క్యాన్సర్ రోగులకు చికిత్స అందించి ఆరోగ్యం మెరుగు పర్చానని ఆయన తెలిపారు. అదేవిధంగా బుధ, గురు, శుక్రవారం శిక్షణ కూడా ఇస్తానని తెలిపారు. రసాయన ఎరువులు వాడకం, మందులు వాడటం వల్లనే క్యాన్సర్ తదితర రోగాలు వస్తున్నాయని సాధ్యమైనంత వరకు వాటిని నివారించాలని ఆయన కోరారు. ప్రకృతి పరంగా లభించే కూరగాయలు, ఫలాలు, ఆకుల నుండి తయారయ్యే మందులు ఉత్తమమని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డి. చిట్టిబాబు అన్నారు. క్యాన్సర్ వ్యాది గ్రస్తులు ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని మందులు తీసుకుని ఆరోగ్యవంతులు కావాలని ఆయన కోరారు.

# మొబైల్ టికెటింగ్ మరియు నగదు రహిత టికెటింగ్ పై అవగాహన కార్యక్రమం





మిర్యాలగూడ, జనవరి 30:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ రైల్వే స్టేషన్ లో గురువారం గుంటూరు రైల్వే డివిజనల్ కమర్షియల్ మేనేజర్ కమలాకర్ బాబు ఆధ్వర్యంలో యూటిఎస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా టికెట్ తీసుకునే విధానంపైన రైల్వే ప్రయాణీకులకు అవగాహన కల్పించారు. క్యూ లో నిలబడాల్సిన అవసరం లేకుండా, యూటిఎస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా త్వరితగతిన టికెట్ తీసుకొని రైలు ప్రయాణం చేయవచ్చునని అయన ప్రయాణీకులకు తెలిపారు. అంతే గాకుండా ప్రతీ రైల్వే స్టేషన్ లో క్యూఆర్ కోడ్ సదుపాయం ఉందని, ప్రయాణీకులు నగదు రహిత ప్రయాణం చేసుకోవడానికి రైల్వేబోర్డు వెసులుబాటు కల్పించిందన్నారు. మొబైల్ టికెటింగ్ అప్లికేషన్, నగదు రహిత టికెటింగ్ విధానం పైన ప్రయాణీకులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ప్రయాణీకులు మొబైల్ అప్లికేషన్ ద్వారా త్వరగా టికెట్ తీసుకునే అవకాశం ఉందని, నగదు రహిత టికెటింగ్ పట్ల హర్షం వ్యక్తం చేశారు.అవగాహన కార్యక్రమం లో నల్గొండ సెక్షన్ కమర్షియల్ ఇన్స్పెక్టర్ సతీష్, మిర్యాలగూడ కమర్షియల్ సూపర్వైజర్ గిరిబాబు పాల్గొన్నారు.

# మోసపూరిత పాలనను నిరసిస్తూ గాంధీ విగ్రహానికి వినతిపత్రం

## కాంగ్రెస్ పార్టీ 420 హామీలు ఇచ్చి ప్రజల ఆదరణ కోల్పోయింది: ఎమ్మెల్సీ కోటిరెడ్డి



మిర్యాలగూడ జనవరి 30:-( వార్త మిర్రర్) : మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీగా బయలుదేరీ సాగర్ రోడ్డులోనీ మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని మాజీ మంత్రి, బిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ ఎమ్మెల్యే, పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి నల్లమోతు భాస్కర్ రావు పిలుపు మేరకు 420 హామీలు - 420 రోజులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసపూరిత పాలనను నిరసిస్తూ, మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోలో మహాత్మా గాంధీ విగ్రహనికి వినతి పత్రం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ.కోటి రెడ్డిలు సమర్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేరుకు తగ్గట్లుగానే 420 హామీలు ఇచ్చి , అందులో ఏ ఒక్కటి కూడా నేటి వరకు అమలు చేయలేదని ప్రజల ఆధరణ పూర్తిగా కోల్పోయిందన్నారు. అదే కెసిఆర్ హయాంలో రాష్ట్రములో అన్నీవర్గాలకు న్యాయం చేకురిందని, కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం కేవలం పోలీసులను అడ్డం పెట్టుకొని పాలన కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ నిరంకుశ పాలనకు ఇకనైనా మహాత్మా గాంధీ బుద్ది ప్రసాదించాలని నిరసనగా మహాత్మా గాంధీ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు బంధు అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస రెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ లు ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, సీనియర్ నాయకులు యడవెల్లి శ్రీనివాస రెడ్డి, జొన్నలగడ్డ రంగారెడ్డి, ఎండి. మోహ్సిన్ అలీ, ఎండి. యూసుఫ్, మాజీ ఫ్లోర్ లీడర్ ఇలియాస్ ఖాన్, అంగోతు హాతీరాంనాయక్, పాలుట్ల బాబయ్య, చోవగాని బిక్షం గౌడ్, పిసికే ప్రసాద్, రఘుమా రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, శ్రీరామ్రెడ్డి, బల్లెం అయోధ్య, మక్దుంపాషా, జేరిపోతుల రాములుగౌడ్, పేరాల కృపాకర్రావు, బారెడ్డి అశోక్ రెడ్డి, రామవత్ బీమ్లానాయక్, ఎండి. షోయబ్, గంగుల బిక్షం, కొండారపు బ్రదర్స్, ఈశ్వరచారి, గంధం సైదులు, ఐల వెంకన్న, గుడిసె దుర్గా ప్రసాద్, ఎండి.మాజీద్, సాదినేని శ్రీనివాసరావు, అంజన్ రాజు, మన్నెం శ్రీనివాస రెడ్డి, పందిరి వేణు, కోల రామస్వామి, డొనేటి సైదులు, పునటి లక్ష్మీ నారాయణ, జీడీఆర్ జానీ,మజ్జిగపు సుధాకర్రెడ్డి, మలావత్ రవీందర్ నాయక్, తీరాందాసు విష్ణు, జక్క నాగేశ్వరరావు, నరేష్, పేరుమాళ్ళ ధనమ్మ, ఎలుగుబెల్లి నాగరాజు, మస్తాన్, దైద వెంకటేష్, దుర్గయ్య, బంటు నాగయ్య, నల్లగ0తుల నాగభూషణం, రమావత్ వినోద్, ఏడుకొండలు, ఆజ్మీర లింగ, చిన్నం రమేష్ బాబు, మీసాల జగదీష్, పల్లా బిక్షం, బీఆర్ఎస్వి పట్టేం శ్రీనివాస రావు, నేరెళ్ళ శివ, తెలుకుంట్ల శేఖర్, నరేష్, ఫణికుమార్, నాగార్జున, శంకర్ నాయక్, సైదానాయక్, వెంకటేశ్వర్లు, సాయన్న, లాల్ అహ్మద్, మాచర్ల అంజయ్య, వీరయ్య, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, రవి, రాము, రామ్రెడ్డి, కంపసాటి మధుసూదన్, ఫయాజ్ లు ఉన్నారు.

# డిజిటలైజ్ కానీ పట్టాదారులకు పైలెట్ ప్రాజెక్టులుగా ఐలాపురం, ఉట్లపల్లి గ్రామాలు





మిర్యాలగూడ, జనవరి 30:- ( వార్త మిర్రర్ ) మిర్యాలగూడ మండలంలో డిజిటల్ సంతకాలు లేని పట్టాదారులకు డిజిటలైజ్ కానీ సుమారు 2,875 ఉన్నాయి. డిజిటలైజ్ చేసేందుకు పైలట్ ప్రాజెక్టుగా మండలంలోని ఐలాపురం, ఉట్లపల్లి గ్రామాలను బుధవారం తహసీల్దార్ ఎన్. హరిబాబు సందర్శించి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ ఈ మేరకు పైలట్ ప్రాజెక్టుగా కొన్ని గ్రామాలు తీసుకుని డిజిటలైజేషన్ చేయాలని ఆదేశించారు. కుటుంబాల్లో సమన్వయం లేక వివిధ కారణాలతో పట్టాదారులు తమ భూములను, నివాసంజె ఉంటున్న వ్యవసాయ భూములను, పట్టా బదిలీ కాకుండా ఉన్నవి డిజిటలైజెషన్ జరగ లేదు. మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామపంచాయతీలో 78, ఉట్లపల్లి గ్రామపంచాయతీలో 68 డిజిటల్ కానివి, సాదా బైనామాలను, పట్టాదారులు తమ పట్టాలను డిజిటలైజేషన్ చేసుకోలేదని పైలట్ ప్రాజెక్టుగా ఆయా గ్రామాల్లో ప్రప్రధమంగా చేపట్టాలని ఆదేశించడంతో ఆయా గ్రామాల్లో రైతులను సమన్వయ పరచి చేయనున్నట్టు తహసీల్దార్ హరిబాబు తెలిపారు. పైలట్ ప్రాజెక్టులో పూర్తి కాగానే మిగిలిన గ్రామాల్లో డిజిటలైజేషన్ చేపడతామని ఆయన తెలిపారు. ఆయా గ్రామాల్లో రైతులను కలిసి మాట్లాడామని డిజిటల్ చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట ఆర్ఐ సత్యనారాయణ ఉన్నారు.

## కంప్యూటర్ ఉద్యోగం చేయలేనంటు

# అదృశ్యమైన ఉద్యోగి శవమయ్యాడు



మిర్యాలగూడ, జనవరి 30:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో ఇటీవలే జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగంలో చేరిన యువకుడు నూనె ప్రవీణ్ కుమార్ (23)మొన్న మంగళవారం అదృశ్యమై గురువారం మధ్యాహ్నం శవమ మయ్యడు. త్రిపురారం మండలం బెజ్జికల్లు గ్రామానికి చెందిన ప్రవీణ్ కుమార్ గ్రూపు 4 పరీక్ష రాసి ఉత్తీర్ణుడైన అతనికి మిర్యాలగూడ తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా నియామకపు ఉత్తర్వులు రావడంతో 20 రోజుల ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ విధులు, కంప్యూటర్ పనులు చేయలేక పోతున్నానని రాజీనామా చేస్తానని తల్లిదండ్రులకు చెబుతూ ఉండే వాడని, రాజీనామా పత్రం జేబులో పెట్టుకొని తిరిగాడని సన్నిహితుల ద్వారా తెలిసింది. మంగళవారం అదృశ్యమై అతను అదే రాత్రి సుమారు 11: 30గంటలకు వేములపల్లి వద్ద నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కట్టపై స్కూటీ పెట్టీ అదృశ్యం కాగా, బుధవారం గమనించిన వేములపల్లి పోలీసులు, బంధువులు అనుమానంతో గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం ఎడమ కాల్వ దొండవారిగూడెం గ్రామం వద్ద మృత దేహాన్ని కనుగొన్నారు. ప్రవీణ్ కుమార్ గా గుర్తించారు. తొలుత అదృశ్యం కేసు మిర్యాలగూడ ఒన్ టౌన్ పోలీసులు నమోదు చేశారు. అనంతరం వేములపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి మృతదేహాన్ని కనుగొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి కుటుంబానికి అప్పగించారు. ఆయన మృతి పట్ల తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఆర్ఐలు టీ. రామకృష్ణ, సత్యనారాయనలు సంతాపం తెలిపారు. కుటుంబానికి సహాయ సహకారం అందిస్థామని అన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గాల్లో ఎగిరే గాలిపటాలు

### ఎన్నికలు వస్తే సరి అప్లికేషన్ల హంగామా- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గాల్లో ఎగిరే గాలిపటాలుగా మారాయని ఆరోపించారు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్. ఎంపీ ఎన్నికల రాగానే ఒక మాట, ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ఫిబ్రవరి 3 ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని తెలిసి, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ భరోసా పేరుతో అప్లికేషన్లు హంగామా చేశారని అన్నారు. ఫిబ్రవరి 3 ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ రాగానే ఏదో సాకులు చెప్పి ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్ల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలతో డ్రామాలు ఆడుతుందని అన్నారు, అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరోగ్య రెడ్డిలు అమలు చేయలేక రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటమి భయంతోనే ప్రజలను అప్లికేషన్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలవాలని కాంగ్రెస్ పార్టీ చూస్తుందని అన్నారు



## కరెంటు షాక్ తో మృతి చెందిన కుటుంబానికి 5 లక్షల ఎల్ఓసీ చెక్కు అందజేత

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన బండారి అంజనమ్మ భర్త ఆంజనేయులు గ్రామంలో రెండు సంవత్సరాల క్రితం కరెంటు షాక్ తో అంజనమ్మ మరణించిన విషయం అందరికీ తెలిసిందే మృతురాలి కుటుంబానికి కరెంటు విభాగం ద్వారా రూ"5 లక్షల (ఎల్ఓసి) రూపాయల చెక్కును తమ కొడుకులకి ఎ ఇ శీను నాయక్ చేతుల మీదగా అందించడం జరిగింది. వాళ్ల కొడుకులు ఈ యొక్క సహకారానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సాంగ్ జిల్లా అధ్యక్షులు అంజన్ రెడ్డి, జీడిపల్లి ముత్తుమన్న శ్రీనివాసులు,కేంచ తిరుపతియ్య, పురం శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

# రైతులపై పగపట్టిన కాంగ్రెస్ సర్కార్

**మార్పు పేరుతో**

**రైతులను మోసం చేస్తున్న రేవంత్ సర్కార్**

**ఇప్పటికీ రెండు దఫాల రైతు భరోసా ఎగవేత**

**సీఎం రేవంత్ రెడ్డి మోసాన్ని రైతులు క్షమించరు**

**బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి**



కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా పేరుతో రైతులకు ఎకరాకు ఏడాదికి రూ"12 వేలు ఇస్తామని ప్రకటించడం దుర్మార్గమని బిజెపి రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్ధన్ రెడ్డి అన్నారు. దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి రావడం ఆ తర్వాత ప్రజలను మోసం చేయడం సరికాదని విమర్శించాడు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం పేరుతో విడుదల చేసిన మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీలకు..ఇప్పుడు ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలకు పొంతనే లేదు. ప్రతి రైతుకు,కౌలు రైతుకు ఎకరాకి రూ"15 వేలు చొప్పున రైతు భరోసా సొమ్ము చెల్లిస్తామని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. కానీ నేడు అందుకు భిన్నంగా రూ "12 వేలు మాత్రమే ఇస్తానని ప్రకటించమంటే రైతులకు దగా చేయడమే ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది.అయినప్పటికీ ఏడాది పాటు రైతు భరోసా చెల్లించకుండా ఎగ్గొట్టారు. ఆలస్యమైన ఇచ్చిన హామీని నెరవేర్చుకుంటారని,గత ఎడాది చెల్లించాల్సిన బకాయి కూడా చెల్లిస్తారని ఆశించిన రైతులకు పూర్తి నిరాశే ఎదురైంది. "ఇందిరమ్మ ఆత్మీయ భరోసా"పేరుతో రైతు భరోసా బకాయి చెల్లించకపోగా ఎన్నికల మేనిఫెస్టోలో రైతులకు ఇచ్చిన రైతు భరోసా హామీ కి సైతం తూట్లు పొడిచి "ఇందిరమ్మ అభయ హస్తమంటే భస్మాసుర హస్తమని" నిరూపించారు. 100 రోజుల్లో 6 గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఏడాది పాటు తూట్లు పొడిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ఏడాదైనా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం అన్యాయం. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ "2500 రూపాయలు, తులం బంగారు,500 కే గ్యాస్ సిలిండర్,స్కూటీ ఇస్తామని తెలంగాణ ఆడబిడ్డలను నిండుగా ముంచారు. వృద్ధులు, వితంతువులకు 4000 పెన్షన్ ఇస్తామని చెబితే ఏడాదిగా ఎదురుచూస్తున్న అవ్వ తాతల నోట్లో మట్టి కొట్టారు. ఓట్ల కోసం అందరిని వాడుకొని అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన సమయం ఆసన్నమైంది. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని రైతులకు ఎకరానికి రూ"15 వేలు చొప్పున రైతు భరోసా ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం.లేనిపక్షంలో అతి త్వరలోనే పార్టీ రాష్ట్ర అధ్యక్షుల న్యాయకత్వంలో ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టి కాంగ్రెస్ సర్కార్ మెడలు వంచుతామని ముచ్చర్ల జనార్దన్ రెడ్డి తెలిపారు.



# ఇరిగేషన్ అధికారులపై మంత్రి ఉత్తమ్ అసహనం.. సీరియస్ వార్నింగ్!

హైదరాబాద్: తెలంగాణలో ఇరిగేషన్ శాఖ అధికారులపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన సొంత నియోజకవర్గంలోనే పనులు కాకపోతే రాష్ట్రంలో పరిస్థితి ఏంటని అధికారులపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. ఎక్కడ సమస్య వస్తుందో తెలుసుకొని వెంటనే పనులను మొదలు పెట్టాలని ఉన్నతాధికారులకు ఉకుం జారీ చేశారు ఉత్తమ్. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులపై మండిపడ్డారు. ఆయన సొంత నియోజకవర్గంలో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు చేపట్టకపోవడంతో ఇంజనీర్ల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో అధికారులకు ఫోన్ చేసిన ఉత్తమ్.. వెంటనే పనులు చేపట్టాలని ఆదేశించారు. అలాగే, ఎక్కడ సమస్య వస్తుందో తెలుసుకొని పనులను మొదలు పెట్టాలని ఉన్నతాధికారులకు ఉకుం జారీ చేశారు. అయితే, పనులు మొదలు కాకపోవడం గురించి ఒకరిపై ఒకరు తోసిపుచ్చుకున్నారు జిల్లా అధికారులు. దీంతో?, అధికారులపై మంత్రి ఫైరయ్యారు. సూర్యాపేట సీఈతో పాటు జిల్లా ఇరిగేషన్ అధికారులను వెంటనే హైదరాబాద్ ఆఫీస్‌కు రావాలని ఈఎన్‌సీకి ఆదేశాలు జారీ చేశారు. ఇదే సమయంలో తన సొంత నియోజకవర్గంలోనే పనులు జరగకపోతే రాష్ట్రంలో పరిస్థితి ఏంటని అసహనం వ్యక్తం చేశారు. మరోవైపు.. మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా మంత్రి ఉత్తమ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్బంగా ఉత్తమ్ కుమార్ మాట్లాడుతూ.. 'ప్రభుత్వ పథకాల్లో వేగం పెంచడమే కాకుండా.. పంచాయతీ ఎన్నికలను అతి త్వరలో నిర్వహిస్తాం. బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వ పథకాలపై విమర్శలు చేయడం కరెక్ట్ కాదు. ప్రజలందరికీ అన్ని పథకాలు అందించడమే మా ప్రభుత్వ లక్ష్యం. రాజకీయంగా నాకు ఒక క్రెడిబిలిటీ ఉంది. వరుసగా ఏడుసార్లు గెలిచిన వ్యక్తిని నేను. కేబినెట్ విస్తరణ సీక్రెట్.. ఇప్పుడే చెప్పలేం. ప్రేమ్ సాగర్ రావు కాంగ్రెస్ పార్టీకి మూల స్తంభమని అన్నారు. ఇదే సమయంలో కేటీఆర్ అరెస్ట్‌పై మంత్రి ఉత్తమ్ స్పందించకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా.. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. మహిపాల్ రెడ్డి సెక్రటేరియట్‌గా వరుసగా మంత్రులను కలవడం ఆసక్తికరంగా మారింది.

# అభ్యాసకుల మనస్సును పెంపొందించే బృహత్తర బాధ్యత అధ్యాపకులదే

## మోటివేషన్ స్పీకర్, పూర్వ ఎం.ఈఓ గుర్రం వెంకటేశ్వర్లు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి జిల్లా పోచంపల్లి మండలం లో దేశ్ముఖి లో మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల ల అధ్యాపకులు సమా వేశంలో మోటివేషన్ స్పీకర్, పూర్వ ఎంఈఓ గుర్రం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనుభవ పూర్వక అభ్యాసం విద్య మరియు నైతికత యొక్క గొప్ప విలువలను పొందుపరిచి అత్యంత ప్రతిబింబిస్తుంది. విద్యార్థులు ఒక దేశం యొక్క భవిష్యత్తును రూపొందించాలి మరియు ఈ నాణ్యమైన విద్యలో అవసరమైన నైపుణ్యం మరియు సామర్థ్యాన్ని కలిగి ఉండటానికి వారికి సహాయపడుతుంది. ఈ రోజు వారికి ఏది లభించినా, అది రేపు అందజేస్తుంది అన్నారు, ఇది చివరికి మన దేశాన్ని ఆకృతి చేస్తుంది. విద్య శూన్యంలో బోధించబడదు, సమకాలీన ప్రపంచంలోని సామాజిక, జాతీయ మరియు అంతర్జాతీయ అవసరాలకు అనుగుణంగా మట్టిని తయారుచేసే సమర్థవంతమైన ఉపాధ్యాయుడు అవసరం అన్నారు. సామాజిక మార్పు తీసుకురావడానికి విద్య వాహకమన్నారు. మరియు ఈ మొత్తం ప్రక్రియలో ఉపాధ్యాయుడు ఎల్లప్పుడూ ముందు అవసరం. ఒక ఉపాధ్యాయుడు అభ్యాసకుని యొక్క దాగి ఉన్న ప్రతిభను మరియు సామర్థ్యాన్ని గుర్తించి, ఆపై పోషణను అందించాలని భావిస్తున్నారు. అభ్యాసకుల మనస్సును పెంపొందించే బృహత్తర బాధ్యత ఉపాధ్యాయునికి ఇవ్వబడింది అన్నారు కార్యక్రమంలో మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు, ప్రిన్సిపల్స్ వెంకట్రావు, నాగభూషణ చారి, ఆర్ సి ఓ స్వప్న తదితరులు పాల్గొన్నారు

# రైతు సంక్షేమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది: ఎమ్మెల్యే జనంపల్లి అనిధర్‌రెడ్డి



ఊరుకొండ: వార్తా మిర్రర్ ప్రతినిధి:-రైతు సంక్షేమ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. గురువారం ఊరుకొండ మండలం తిమ్మన్నపల్లి గ్రామంలోని 20 మంది రైతులకు మంజూరైన స్ప్రింగ్లర్ పైపులను ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులపై కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపట్టి అన్నివర్గాల ప్రజలకు ఎంతో మేలు జరిగేలా చేస్తోందన్నారు. రైతు పక్షపాతిగా తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన రైతు లందరికీ రుణమాఫీ చేసిందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీ పథకాలను రైతులందరూ సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాష మోని రామాంజనేయులు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి, నాయకులు పాతర్ల తిరుపయ్య, , సల్వాది శేఖర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆదినారాయణ, ఆర్టికల్చర్ అధికారి మహేశ్వరి, జైన్ కంపెనీ డీలర్ అబ్దుల్ రెహమాన్, నాయకులు ఆఫీస్ బాలకృష్ణ,శ్యామ్, గోరింక నర్సింహ్మా, గంజి యాదయ్య,పాతర్ల చంద్రశేఖర్, బండార్ లాలయ్య,గోరింక శివ, పాతర్ల యాదగిరి, పాతర్ల నర్సింహా,జిడ్డు సహదేవ్, జిడ్డు వెంకటయ్య, జిడ్డు చిన్న జంగయ్య, జిడ్డు కృష్ణయ్య,రమేష్, నర్సింహా,తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్ఫేర్ ఆర్గనైజింగ్ రంగా రెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీ: గద్దె రత్నకుమారి



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హయత్ నగర్ ఒక సాదరణ గ్రుహిణి.అందరితో సుపరిచితం గద్దె రత్నకుమారి తను వ్రుత్తి రిత్యా టైలర్ ఆ వ్రుత్తిలో కూడ రాణించి కష్టమర్లనుండి మంచి పేరు సంపాదించుకున్న రత్న కుమారి బిసి, మహిళాగ బిసి కుల సంగాలలో పనిచేసిన అనుభవం, అనునిత్యం మహిళలకు సమాజంలో ఎప్పుడు ఎక్కడ అన్యాయం జరిగిన తను ముందు నిలబడి అన్యాయాన్ని ఎదిరించి న్యాయం వైపు నిలబడే నాయకురాలు.కాంగ్రెస్ పార్టీలో క్రియా శీలకంగా పని చేసి మహిళ విబాగంలో రాష్ట్ర స్తాయిలో పార్టీ గెలుపుకోసం రాష్ట్రంలో సుడిగాలి పర్యటన చేసి మంచి గుర్తింపు తెచ్చుకున్న,సుపరిచతురాలు మహిళా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా పని చేసి ఆమె పని విధానాన్ని ఆమె తెలివిని సమాజ సేవను గుర్తించిన ఆమెకు హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ వెల్పేర్ అవెర్నెస్ ఆర్గనైజేషన్ రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీగా గద్దె రత్న కి బాధ్యతలు ఇవ్వడం జరిగింది. ఆమెకి ఇచ్చిన బాద్యతలను సక్రమంగా నిర్వహించి సమాజానికి వెల్పేర్ గౌరవాన్ని నిలబెడుతానని అన్నారు. నాకు పదవి ఇచ్చిన రాష్ట్ర అద్యకులు మాదవా చారి మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నపూర్ణకి ,రాణికి ప్రత్యేక క్రతుజ్నతలు తెలిపారు.



## ఫణిగిరి కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివప్రకాష్

శంకర్‌పల్లి ,జనవరి :30:(వార్తమిర్రర్) : చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీ తెలంగాణ చౌరస్తాలో దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు అధికంగా జరుగుతున్నాయి. కాలనీవాసులు బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివప్రకాష్ దృష్టికి తీసుకువెళ్లారు. విషయం తెలుసుకున్న శివ ప్రకాష్ గురువారం కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. నేరాల నియంత్రణ నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పనిచేస్తాయని శివ ప్రకాష్ అన్నారు. కాలనీ వాసులు శివప్రకాష్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాలనీవాసులు దామోదర్ రెడ్డి, సుధాకర్, వెంకటేష్, రవితేజ, అసిఫ్, మహేష్, కుల్దీప్, నరేష్, శీను, ప్రభాకర్ పాల్గొన్నారు.

# డ్రైవర్లు అందరూ కచ్చితంగా యూనిఫాం ధరించాలి: చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం



శంకర్‌పల్లి ,జనవరి : 30 :(వార్త మిర్రర్) : డ్రైవర్లు అందరూ కచ్చితంగా యూనిఫామ్ ధరించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ వెంకటేశం అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం శంకర్‌పల్లి మండలంలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో పనిచేసే ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు, క్లీనర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలను అతివేగంతో నడపకుండా రోడ్డుపై నిర్దేశించిన వేగంతో మాత్రమే వాహనాలు నడపాలని సూచించారు. వాహనదారులు అత్యవసరంగా ఉదయం పూట ప్రయాణం చేయాల్సి వస్తే మంచు పడుతున్నప్పుడు అతివేగంగా వెళ్లరాదు. వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై పార్కు చేయరాదు. ఒకవేళ మీ వాహనం బ్రేక్ డౌన్ అయినట్లయితే వెనుక వైపున రిఫ్లెక్టివ్ ట్రయాంగిల్ ఉంచాలి. బండి లైట్లు సరిగ్గా పనిచేస్తున్నాయా లేదా చూసుకోవాలి. రోడ్డు ప్రమాదాలను అరికట్టాలంటే మనము స్టాప్ అండ్ గో అనే పద్ధతిని పాటించాలి. తగ్గించి వాహనాలను నడపాలి. యూటర్న్ చేసేటప్పుడు అవతలి రోడ్డు మీద వస్తున్న వాహనాలను గమనించి ఎలాంటి వాహనాలు రానప్పుడు మాత్రమే యూటర్న్ చేయాలి. కార్యక్రమంలో కంపెనీ ఇన్చార్జి సంజీవ్, చందర్ నాయక్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్ఎల్‌సీ ప్రాజెక్టులపై కిషన్‌రెడ్డి సమీక్ష

నైవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్ఎల్‌సీ) ప్రాజెక్టులపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ కిషన్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2047 నాటికి వికసిత్ భారత్‌గా అభివృద్ధి చేయాలన్న ప్రధాని మోదీ విజన్‌లో భాగంగా కేంద్ర బొగ్గు, గనుల మంత్రిత్వ శాఖలో పలు సంసరణలు తీసుకొచ్చామన్నారు. ఒడిశాలోని తాలాబిరా, మచ్చకట పాత్రపారాల్లో.. జార?ండ్‌లోని సౌత్ పచ్వారా, నార్త్ దాదుల్లో బొగ్గు ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు ఎన్ఎల్‌సీ ద్వారా విశేషమైన కృషి జరుగుతుందన్నారు. ఎన్ఎల్‌సీలో పనిచేసే కార్మికులు, ఉద్యోగులకు ప్రమాద బీమా వర్తించేలా పరిశీలించాలని సూచించారు

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా 420 హామీల పైన గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి నియోజకవర్గం భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీల పైన గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేయడం. కార్యక్రమానికి ముఖ్యఅతిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్, కేటీఆర్ ని విమర్శించే హక్కు కోమటిరెడ్డి కి లేదు అన్నారు 6 గ్యారంటీ లా అమాల్లో ప్రభుత్వం విఫలమైంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగనలో అధికారం చేపట్టిఎడాది గడుస్తున్నా 6 గ్యారంటీ లని అమలు చేయడంలో పూర్తిగా విఫలం అయింది భూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చినా సీ ఎం రేవంత్ రెడ్డిని ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని తెలిపారు.నీ అరాచకాలకు ఎదురులేదు ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న మీడియాను గొంతు నొక్కి. మీరు గొంతు చించుకొని మైకు ముంగట గప్పాలు కొట్టుడు బూతులు తిట్టడం తప్పా,మీరు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర రైతన్నలకు చేసిందేమీ లేదు రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలు,కనబడటం లేదా వారి గోస వినబడడం లేదా రేవంత్ రెడ్డి అని అన్నారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్,సింగిల్ విండో నోముల పరమేశ్వర రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కుతాడి సురేష్,వల్లపు విజయ్,బతక అశోక్,బామరపు బాలరాజు,పండుగ కిరణ్,దాండబోయిన బాలరాజు,గంజి సందీప్ కుమార్,గాజుల నవీన్, ఎస్.కె యాకూబ్,షరీఫ్,మోతే మనోహర్,భాషీర్,లక్ష్మణ్, నరసింహ,పల్లేపాటి కొండల్, సామల చంద్ర మోహన్,నాగారం నరేష్,మిర్యాల శేషు,సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు




# విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు పనిముట్ల వితరణ

వార్త మిర్రర్ రాయికల్ (తిరుమల శంకర్) జనవరి 30 : ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారులకు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మరియు రాయికల్ పోస్టల్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో గురువారం రోజున విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు పనిముట్లను వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ అధ్యక్షులు ధర్మపురి మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా వృత్తి నైపుణ్యం గల ఎందరో నిరుపేదలకు ఇట్టి పథకం చేయూతనిస్తుందని, అలాగే కేంద్ర ప్రభుత్వాని ఈ సందర్భంగా మనం గుర్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. అలాగే విశ్వకర్మ యోజన పథకం ద్వారా రాయికల్ పట్టణ మరియు మండల వ్యాప్తంగా దాదాపు 500 మంది లబ్ధిదారులుగా సుమారుగా ఎంపిక కావడం జరిగింది. వారందరికీ ఈ పనిముట్లను వితరణ చేయడం జరుగుతుంది. ఇంకా మునుముందు కూడా ఇట్టి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకొని వృత్తులను కాపాడే విధంగా అందరికీ చేయూతనిచ్చేటువంటి గొప్ప పథకం ఈ యొక్క విశ్వకర్మ యోజన పథకముని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాయికల్ పట్టణ అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు అందే శంకర్, సబ్ పోస్టు మాస్టర్ రాజు, పోస్ట్ మ్యాన్ మధు, ఉమామహేష్, గంగాధర్ పాల్గొని లబ్ధిదారులకు పనిముట్లను వితరణ చేయడం జరిగింది.



# హనుమాన్ దేవాలయానికి విరాళాలు వెల్లువ

## రాధాకృష్ణ ట్రస్ట్ ద్వారా 50 బస్తాలు సిమెంటు
## ఉప్పల ట్రస్ట్ ద్వారా 50 బస్తాల సిమెంటు
## మాజీ ఎంపీపీ ఆనంద్ 50 బస్తాల సిమెంట్

కల్వకుర్తి కడ్తాల్ వార్త మిర్రర్ ప్రతినిధి:- కడ్తాల్ మండలంలోని గానుగుమర్ల తండా గ్రామపంచాయతీ పరిధిలోని కానుగుబాయ్ తండాలో హనుమాన్ దేవాలయానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 బస్తాలు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 50 బస్తాలు, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ 50 బస్తాలు సిమెంట్ విరాళం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, జర్పుల దశరథ్ నాయక్ మాట్లాడుతూ..కడ్తాల్ మండలంలో నీ రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని బడుగు బలహీన వర్గాలను ఆదుకోవడంతోపాటు నలుగురికి ఉపయోగపడే గుడులు బడులకు కూడా తమ ట్రస్టు ద్వారా తోచిన సాయం అందిస్తున్నామని తెలిపారు. తమకు తోడుగా మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ కూడా చేదోడువాదోడుగా తన వంతు సాయాన్ని చేస్తున్నారని తెలిపారు. మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపిటిసి గోపాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ నాయకులు పాండు శంకర్ రాజు భీమన్ మహేష్ కుమార్ నవీన్ లక్ష్మణ్ టీక్ లాల్ చందర్ మహేందర్ బాలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సహకారంతో కీ.శే వీరమల్ల యశోద కుటుంబానికి నిత్యవసర సరుకులు అందజేత

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి జిల్లా సంస్థాన్ నారాయణపురం గ్రామానికి చెందిన కీ.శే వీరమల్ల యశోద గారు ఇటీవల మరణించగా వారి దశదినకర్మ కార్యక్రమం సందర్భంగా నిరుపేద కుటుంబానికి సాయం అందించాలని మానవతదృక్పథంతో మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ సహకారంతో నారాయణపూర్ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మరణించిన బాధిత కుటుంబానికి రూ.10 వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులను కుటుంబానికి అందజేశారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న మాకు తోడుగా నిలిచిన కర్నే ప్రభాకర్ కు ధన్యవాదాలు తెలిపారు. బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం, చిలువేరు బిక్షం ( లారీ బిక్షం),ఎడ్ల సత్తయ్య,శికిలమెట్ల ప్రభాకర్, ఉప్పల ఆంజనేయులు, పేర రమేష్, చింతకింది సుధాకర్ ,జక్కుల వెంకటేష్, ఎడ్ల పరమేష్ తదితరులు కుటుంబ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



## మృతుడు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

కల్వకుర్తి జనవరి వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ కాలనీకి చెందిన కానాపురం మురళి కృష్ణ అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. మృతుడు మురళి కృష్ణ గురించి దారమోని గణేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ సహకారంతో మురళి కృష్ణ కుటుంబానికి రూ “3000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్,పెద్దలు ఇప్ప శ్రీనివాసులు,స్ఫూర్తి శ్రీనివాస్, శ్రీపురం శివ ప్రసాద్, రామకృష్ణ,జగన్,ఏకాంబరం, శివ,అల్లుడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.